# భారీ పెట్టుబడులే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- డిసెంబర్ 8,9న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- సమ్మిట్‌లో పాల్గొననున్న దేశీయ, విదేశీ కంపెనీలు
- అంతర్జాతీయ వేదికగా మహేశ్వరం
- ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లను పరిశీలించిన
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



వివరాలు 7లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 17, నవంబర్ 2025
www.prajajyothinews.com



# నాలా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు



- పట్టించుకోని అధికారులు, ఫిర్యాదు చేసినా ఆగని పనులు
- కలెక్టర్ గారు చర్యలు తీసుకోండి

**పరిగి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** అధికారులకు ఫిర్యాదు చేశాక పనులు ఆగకుండా మరింత రెట్టింపు వేగంతో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పరిగి మున్సిపల్ లోని కొత్తచెరువు నాలా, బఫర్ జోన్ లో వారం రోజులుగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారంటూ స్థానికంగా పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఇరిగేషన్ డి కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు చేసి వారం గడుస్తున్న ఎక్కడ పనులు ఆగకుండా మరింత శరవేగంగా పనులు నిర్వహిస్తున్నారు అంటూ పక్క పొలం పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి ఫిర్యాదులు బుట్ట దాఖలైనమా పట్టా భూముల తోపాటు, కొత్తచెరువు నాలా బఫర్ జోన్ ఆక్రమిస్తూ సినిమా థియేటర్ యాజమాన్యం కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారంటూ ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులన్నీ బుట్ట దాక లేనా అంటూ తప్పు పడుతున్నారు. ఈ కాంపౌండ్ వాల్ కడితే మా ఇంట్లోకి నీళ్లు వస్తాయంటూ కొందరు, నాలా బఫర్ జోన్ ఆక్రమిస్తున్నారని మరికొందరు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఏంటంటూ తప్పుపడుతున్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

- డిఆర్ఐ అధికారులతో పట్టుపడ్డ బంగారం
- షార్జా నుంచి వచ్చిన ఇద్దరు అరెస్ట్
- వారివద్ద నుండి 1.55 కోట్ల విలువజేసే 1 కిలో 119 గ్రాముల బంగారం సీజ్



వివరాలు 4లో..

# ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- తల్లారం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే



## వివీరా హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా..

# ఉచిత మెగా ఆరోగ్య శిబిరం

**ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి భారీగా స్పందన**
**అన్ని వైద్య సేవలపై భారీగా ఆఫర్లు ప్రకటించిన వివీరా**
**నమ్మకంతో రండి ఆరోగ్యంతో వెళ్లండి తమ నినాదమంటున్న హాస్పిటల్ యాజమాన్యం**








**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 16 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి కెప్టెన్ కుక్ సమీపంలోని ఆనంద్ నగర్ కాలనీలో గల వివీరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్నిఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వివీరా హాస్పటల్ అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకుందన్నారు. ఈ క్రమంలో ఉచిత ఆరోగ్య శిబిరానికి ప్రజల నుండి భారీగా స్పందన రావడంతో జనరల్ ఫిజీషియన్ గైనకాలజిస్ట్ న్యూరాలజిస్ట్ జనరల్ సర్జన్ ఫిజియోథెరపిస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు షుగర్ బిపి థైరాయిడ్ బిఎండి పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారికి విలువైన తగు సలహాలు సూచనలు అందజేశారు. ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, దాతలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ఇతర సందర్భాల్లో సరైన సమయంలో రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని అందుకే రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివీరా హాస్పటల్ చైర్మన్ ఉపేందర్ గౌడ్,మేనేజింగ్ డైరెక్టర్లు నాగబాబు,శ్రీకాంత్,డైరెక్టర్ ధర్మ మాట్లాడుతూ అందరి ఆశీస్సులతో మొదటి సంవత్సరం పూర్తి మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. అందరికీ అందుబాటులో మెరుగైన వైద్య సేవలను కార్పొరేట్ తరహాలో అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. నమ్మకంతో తమ హాస్పిటల్ వచ్చి అనుభవజ్ఞులైన వైద్యుల వైద్య సేవలను అందుకొని ఆరోగ్యంతో ఇంటికి వెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ ఉచిత మెగా ఆరోగ్య శిబిరంలో జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, న్యూరో, డయాగ్నోస్టిక్స్,రక్త పరీక్షలు,లివర్,కిడ్నీ,ఈసీజీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వివీరా హాస్పటల్లో 24 గంటలు అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని,ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను అన్ని ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని,ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగాఎక్జ్యూటివ్ హెల్త్ చెకప్, మాస్టర్ హెల్త్ చెకప్, ఫీవర్ ప్రొఫైల్, డయాబెటిక్ ప్రొఫైల్, కార్డిక్ రిస్క్ మ్యాటర్స్, ఆంటీనాటల్ ప్రొఫైల్, పిసిఒడి, కంప్లీట్ ఇన్ ఫర్టిలిటీ ప్రొఫైల్, సర్వీసెస్, సర్జరీస్ వాటిపై ప్రత్యేక ఆఫర్ అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యూరో ఫిజీషియన్ డాక్టర్ హేమంత్ మాట్లాడుతూతలనొప్పి మెడ నొప్పి పక్షవాతం ఫిట్స్ జిపిఎస్ వంటి వాటికి మెరుగైన చికిత్స అందించబడుతుంద న్నారు . న్యూరాలజీ టెస్టులు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ డాక్టర్ కీర్తి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వైద్య సేవల ధరలను తగ్గిస్తూ ప్యాకేజీ రూప ంలో సగం ధరలకే అందరికీ అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. జనరల్ ఫిజీషియన్, న్యూరో ఫిజీషియన్, గైనకాలజిస్ట్, క్రిటికల్ కేర్, జనరల్ సర్జరీ,అందుబాటులో ఉంటారు కాబట్టి హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కళ్లకుంట్ల, డాక్టర్ మార ప్రమోద్ కుమార్, డాక్టర్ బి దేవి, డాక్టర్ గౌతమ్ గౌడ్, డాక్టరు గురవయ్య,బిజెపి జిల్లా నాయకులు సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు చెన్నగౌని రవీందర్ గౌడ్,కుంట్లూరు వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్,బిజెపి నాయకులు బండారి భాస్కర్,తుర్కయంజాల్ బిజెపి నాయకులు నర్సింహారెడ్డి,బిజెపి నాయకులు ఉగాది ఎల్లప్ప, పారంధ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్లు

### మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



**శామీర్ పేట్, నవంబర్ 16,(ప్రజాజ్యోతి)** పేదల ఆకాంక్షలకు అనుగుణంగానే రాష్ట్రప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని, ఇక ముందు కూడా నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ కృషి తో మరిన్ని సంక్షేమ పథకాలు చేపడుతమన్నారు.

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు లింగమ్మ మాట్లాడుతూ**

మేము నిరుపేద కుటుంబానికి చెందినవాళ్ళం. మాకు గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని, 10 సంవత్సరాలు ఎదురు చూశామని , కానీ మా సొంతింటి కల నిజం కాలేదని, ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా అధికారంలోకి రావడం తో మేము రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో సొంతింటి కల సాకరమైందని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇల్లుకు సహకారం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, స్థానిక నాయకుడు బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామస్వామి, మల్లేష్ యాదవ్, మహమ్మద్ యూసుఫ్, స్థానిక నాయకులు మల్లేష్ యాదవ్, ఏలూరి కొమురయ్య, బీఆర్ఎస్ నాయకులు చిత్తారీ, శ్రీనివాస్ రెడ్డి, వీరాస్వామి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ ముదిరాజ్ కి శుభాకాంక్షలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ యొక్క కార్యక్రమంలో కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ టెంపుల్ ధర్మకర్త పూల నాగరాజు మరియు దివ్యాంగుల రాష్ట్ర రాజ్యాధికార ఫోరం అధ్యక్షులు రామ్ చందర్ దీపక్ ముదిరాజ్ మొదలగు వారు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు

## కార్తీక మాస వన వనభోజన మహోత్సవాల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :** సామాజిక సేవా రంగాల్లో కమ్మ కులస్తులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో గల గాజులరామారం, ప్రగతి నగర్ లో ఏర్పాటు చేసిన కమ్మ సంక్షేమ సంఘం వారి కార్తీక వనభోజన మహోత్సవాల్లో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలియజేస్తు రాష్ట్ర వ్యాప్తంగా కార్తీక మాస వ-నభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినంద నీయమన్నారు. కార్తీక మాస మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య ఐక్యతకు సోదర భావాల పెంపొందు తాయన్నారు. సామాజిక సేవా రంగాల్లో కమ్మ కులస్తులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలన్నారు. పూర్వం నుంచి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహోత్సవాలు ఆచారంగా నిర్వహిస్తున్న, ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్న కమ్మ సంఘ%శీ% వారికి ప్రత్యేక అభినంద నీయమన్నారు.

## ఘనంగా ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం

### -అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించిన మోహన్ డయాబెటిస్ సెంటర్




**హైదరాబాద్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం 2025ను పురస్కరించుకుని, డాక్టర్ మోహన్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ ఆధ్వర్య ంలో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మోహన్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ ఎండీ డాక్టర్ డాక్టర్ ఆర్. ఎం. అంజనా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మా ట్లాడుతూ ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డయాబెటిస్‌తో ధైర్యంగా పోరాడుతూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్న 'డయాబెటిస్ హీరోలను' గుర్తి ంచినట్లు తెలిపారు. డయాబెటిస్ చాంప్, డయాబెటిస్ అంబాసిడర్లు, డయాబెటిస్ వారి యర్స్, డయాబెటిస్‌పై విజయం, డయాబెటిస్ బడ్డీ అనే ఐదు అర్థవంతమైన విభాగాలలో వివిధ రంగాలకు చెందిన రోగులను సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ ంగా ఏర్పాటు చేసిన డైట్ ఎక్స్‌పోలో ఆచరణాత్మక పోషకాహార చిట్కాలు, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రదర్శించినట్లు తెలిపారు. నగరంలోని ఎ. ఎస్. రావు నగర్, దిల్‌షుఖ్‌నగర్, దోమలగూడ, ఈస్ట్ మారేడ్‌పల్లి, జూబ్లీ హిల్స్ మరియు కూకట్‌పల్లి శాఖల ద్వారా తన సేవలను విస్తరిస్తోందన్నారు.

## పెంపుడు జంతువులపై పిల్లల్లో అవగాహన

### -టింకిల్ కామిక్స్ చేతులు కలిపిన మార్స్ పెట్ కేర్

**హైదరాబాద్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :** పెంపుడు జంతువుల మీద పిల్లల్లో అవగాహన పెంపొందించేందుకు, వాటి మీద వాళ్లు అనురాగం పెంచుకోవ డానికి మార్స్ పెట్ కేర్ సంస్థ భారత దేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన టింకిల్ కామిక్స్ తో చేతులుకలిపిందని మార్స్ పెట్ కేర్ సంస్థ ప్రతినిధులు ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ ఒప్పందం పిల్లల కోసం మార్స్ వారి యంగ్ ఏంజెల్స్ ప్రోగ్రాంకు, పెంపుడు జంతువులకు మెరుగైన ప్రపంచాన్ని ఇవ్వాలన్న విస్తృతల క్ష్యానికి అనుగుణంగా ఉంటుందని అన్నారు. ఈ పాఠాలను నిజ జీవితంలోకి తీసుకొచ్చేందుకు మార్స్ సంస్థ స్ట్రా ఇండియా(స్ట్రే రిలీఫ్ అండ్ యానిమ ల్ వెల్ఫేర్)తో భాగస్వామ్యం నెల కొల్పిందని స్ట్రా ఇండియా సహ వ్యవస్థాప కురాలు, మేనేజింగ్ ట్రస్టీ వాసంతి కుమార్ పేర్కొన్నారు.



## లియోనియాలో జాతీయస్థాయి స్ప్రింట్ రేస్ పోటీలు



**శామీర్‌పేట్, నవంబర్ 16, (ప్రజాజ్యోతి)**శామీర్‌పేట్‌లోని లియోనియా రిసార్ట్స్‌లో జాతీయ స్థాయి స్ప్రింట్ రేస్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మాస్టర్ గ్రేడ్ రేసింగ్ లీగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీల్లో అండర్-18 ఇంజినీరింగ్ విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు మాస్టర్ గ్రేడ్ రేసింగ్ సంస్థ వ్యవస్థాపకుడు అఖిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో రేసింగ్ పట్ల పెరుగుతున్న ఆసక్తి, టెక్నికల్ స్కిల్స్ అభివృద్ధికి ఈ లీగ్ ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ వేదిక ఎంతో పెద్ద అవకాశం అని అఖిల్ పేర్కొన్నారు. పోటీలలో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేస్తూ, ప్రతి రేసర్‌కు అవసరమైన మార్గదర్శకాలు, సేఫ్టీ అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి వివిధ కేటగిరీల్లో నిర్వహించిన రేసులు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫతేనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :** కార్తీక మాస సమాధాన ఉత్సవాలలో భాగంగా ఫతేనగర్ డివిజన్ లోని శివాలయం దేవస్థానం లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆ మహా శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, టెంపుల్ చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్, సూరజ్ తివారి, రాజు ముదిరాజ్, క్రాంతి, రాము, నాగేష్, కిట్టు, ఎజాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం బస్తీలో లో త్రాగునీరు పైపు లైన్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

### ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :** శివాలయం బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లవేళల కృషి చేస్తారని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల శివాలయం బస్తీ నివాసితుల గృహాల కింద నుండి వెళ్లిన పైప్ లైన్ 60 సంవత్సరాల కింద నిర్మించడంతో ఆ పైప్ లైన్లు మంచినీరు లీకేజ్ అవుతుందని స్థానిక గృహ నివాసతులు, బస్తీ వాసులు కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ వెంటనే ట్రాన్స్మిషన్ జిఎం రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి ఆదివారం పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అట్టి పనులను కాంట్రాక్టర్ తో కలిసి సమస్యను పరిశీలించి సమస్య పకడ్బందీగా మరమ్మత్తులు చేసి మళ్లీ సమస్య పునరావృతం కాకుండా చూడాలని గుత్తేదారకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శివాలయం బస్తీ ప్రెసిడెంట్ ఎర్ర నరసయ్య, కురుమయ్య, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామికి సేవలు చేయడం అదృష్టంగా భావిస్తున్నాం

### - ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం మండల పూజలు ప్రారంభమైన సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు నవంబర్ 16 నుంచి జనవరి 1 వరకు రోజు మధ్యాహ్నం అన్న సమారాధన (బిక్ష), సాయంత్రం పడిపూజ అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందని వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి తెలిపారు. మొదటిరోజు అన్న సమారాధన కార్యక్రమంలో రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవలో పాల్గొనడం ఒక మహోన్నతమైన అదృష్టమని, మండల కాలంలో భక్తులకు అన్నసమారాధన, పడిపూజలు, సేవా కార్యక్రమాలు మరింత భక్తిహర్షాలను పంచుతాయని వారు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన



అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. పరిపూర్ణమైన భక్తి భావంతో స్వామి దర్శనం పొందాలని ఆశీర్వదించారు.

# ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
### - తల్లారం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే







**చేవెళ్ల నవంబర్ 16(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదలకు సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం తల్లారం గ్రామంలో బుర్ర స్వాతి బందయ్య కు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో పని చేస్తుందని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్యను తలారం మాణిక్యం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, జహంగీర్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాడుబందు దేవస్థానంలో 56వ భోగ మహా అన్నకూట మహోత్సవం వైభవంగా

**బోయిన్ పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):**దీపావళి తరువాత వచ్చే ఉత్పన్న ఏకాదశి సందర్భంగా, భాగ్యనగరంలోని ప్రసిద్ధ తాడుబండు వీరాంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం వేదపండితుల ఆధ్వర్యంలో 56వ భోగ మహా అన్నకూట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవస్థానం ఈఓ నరేందర్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధల నడుమ సాగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. వీరాంజనేయస్వామితో పాటు ఆలయంలోని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య అభిషేకాలు, మహాహారతులు నిర్వహించారు. స్వామివారి ఎదుట అన్నాన్ని పెద్ద కొత్తగా పోసి, పిండిపదార్థాలు, 54 రకాల మిఠాయిలు, పాతో చేసిన 102 వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. భక్తి బృందం నిర్వహించిన భగవన్నామ సంకీర్తనం వాతావరణాన్ని మరింత భక్తిమయంగా మార్చింది. భోగ మహా అన్నకూట సమర్పణ కేవలం ఆహార ప్రదర్శన మాత్రమే కాక, భక్తి, కృతజ్ఞత, సేవలకు ప్రతీకగా నిలుస్తుందని ఆలయ ప్రధాన అర్చకుడు సత్యనారాయణ తెలిపారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా ఈ మహోత్సవాన్ని నిర్వహించడం దేవస్థాన పరంపరగా కొనసాగు తున్నదన్నారు .మహాహారతుల అనంతరం స్వామివారి దివ్యజ్యోతి దర్శనం భక్తులకు కల్పించారు. దివ్యజ్యోతి కార్యక్రమం జరుగుతుండగా జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ ద్వివేది, బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు



బానుక నర్మద, బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద సంఖ్యలో ఆవు ప్రేమికులు, జంతు ప్రేమికులు, భక్తులు రోజంతా ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బానుక మల్లికార్జున్, బి ఎన్ శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# వ్యాయామ విద్యను పాఠ్యాంశంగా చేర్చాలి

**- పీడి, పీఈటి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు**

**- దూమర్ల నిరంజన్, మహ్మద్ సాబేర్**

**- పాఠశాలల ప్రారంభంలోనే క్రీడలకు బడ్జెట్ కేటాయించాలి**


**- క్రీడా సమాఖ్య నిధులను వెంటనే విడుదల చేయాలి**

**- మినీ స్టేడియాలు నిర్మించి కోచులను ఏర్పాటు చేయాలి**



**యాచారం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** వచ్చే ఏడాది నుండి వ్యాయామ విద్యను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడి, పిఈటి అసోసియేషన రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్ కోరారు. ఆదివారం సరూర్నగర్ ఇండోర్ స్టేడియం లో పీడి, పిఈటిల అత్యవసర సమావేశం నిర్వహించారు. నిరంజన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్ మాట్లాడారు. పాఠశాలల ప్రారంభంలోనే క్రీడలకు బడ్జెట్ కేటాయించి జిహెచ్ఎం పీఈటిల ఉమ్మడి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యార్థులకు రెండు జతల క్రీడా దుస్తులు షూ పంపిణీ చేయాలన్నారు. మిగిలిపోయిన పిఈటి పోస్టులను ఉన్నతీకరించి అర్హత కలిగిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు ఇవ్వాలని కోరారు. జిల్లాలో జరిగే పాఠశాల క్రీడా సమాఖ్య క్రీడలకు మండల, జిల్లా స్థాయి పోటీలకు ముందస్తుగా రూ. 2 లక్షలు కేటాయించాలన్నారు. 2018 నుండి పెండింగ్లో ఉన్న పాఠశాల క్రీడా సమాఖ్య నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. క్రీడా పాలసీలో భాగంగా క్రీడాకారులకు మండల జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో రాణించిన క్రీడాకారులకు కూడా నగదు బహుమతులు విద్యా అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని క్రీడాకారులకు భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో మినీ స్టేడియాలు నిర్మించి కోచులను ఏర్పాటు చేసి క్రీడా అభివృద్ధికి పాటుపడాలని కోరారు. క్రీడాకారులకు విద్యా ఉద్యోగాలలో కేటాయించే( 2% ) రెండు శాతాన్ని ఐదు(5%) శాతానికి పెంచాలన్నారు. ప్రొఫెషనల్ అడ్వాన్స్మెంట్ టెస్టును నిర్వహించి బిపిఈడి అర్హత లేని వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు 12 ఏళ్ల ఇంక్రిమెంట్ మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ నిరంజన్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుంధతి,కోశాధికారి భాస్కర్ నాయక్ మరియు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మిర్డొడ్డి సుప్రియ-సేతు దంపతులకు ప్రముఖుల శుభాకాంక్షలు



**హైదరాబాద్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :** కేంద్ర రక్షణ శాఖలో సైంటిస్టుగా పనిచేసిన కీ.శే.మిడిదొడ్డి ప్రేమ్ నారాయణ ముదిరాజ్ సుజాత దంపతుల పుత్రిక సుప్రియ, సేతుల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు, తెలంగాణ మేధావుల ఫోరమ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి.వెంకటేష్, పి.శాంతాబాయి, పి.వెంకట దుర్గా ప్రసాద్ రావు, ప్రముఖ సంఘ సేవకులు పటేల్ సదానంద యాదవ్, సేనాపతి చంద్రశేఖర్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగ ఉజ్వల్ చందర్, పివి.శ్రీనివాస్, పి.వెంకట గాంధీ, బాబు బాబాయ్, పి.వి.సురేంద్ర, డాక్టర్ సంతోష్ రెడ్డి, డాక్టర్ ప్రత్యూష, నాగరాజు, ప్రముఖ న్యాయవాది మాసుల ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

**- డిఆర్ఐ అధికారులతో పట్టుపడ్డ బంగారం**


**- షార్జా నుంచి వచ్చిన ఇద్దరు అరెస్ట్**

**- వారివద్ద నుండి 1.55 కోట్ల విలువజేసే 1 కిలో 119 గ్రాముల బంగారం సీజ్**


**- ఐరన్ బాక్స్ లో బంగారం బిస్కెట్లు పెట్టి అక్రమంగా తరలింపు**




**రాజేంద్రనగర్,నవంబర్ 16 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుండి అక్రమంగా బంగారాన్ని తరలిస్తూ డిఆర్ఐ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విదేశాల నుండి అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్నారు నా పక్క సమాచారంతో డిఆర్ఐ అధికారులు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం అర్ధరాత్రి నుండి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడంతో షార్జా నుంచి వచ్చిన ఓ ప్రయాణికుని పై అనుమానం వచ్చి అతని ఎయిర్పోర్ట్ లోనే హోటల్ లో అదుపులోకి తీసుకొని అతని లగేజీని తనిఖీలు నిర్వహించగా అలాగేజీలో ఐరన్ బాక్స్ లో బంగారం ఉన్నట్లు గుర్తించారు. అతని అరెస్టు చేసి ఐరన్ బాక్స్ లో ఉన్న బంగార బిస్కెట్లను డిఆర్ఐ అధికారులు బయటికి తీశారు. ప్రయాణికుడి నుండి 1 కోటి 55 లక్షల విలువచేసే 1 కిలో 119 గ్రాములలు కలిగి (11) బంగారాన్ని బిస్కెట్లను డిఆర్ఏ అధికారులు స్వాధీనం చేసుకొని ఇతనికి సహకరించిన మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారు ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారిపై కస్టమ్స్ చట్టం 1962 లోని సెక్షన్ 110 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఒంటరిగా ఉంటున్న వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య.



**బోయిన్పల్లి, నవంబర్16. (ప్రజాజ్యోతి):** ఒంటరిగా నివసిస్తున్న ఓ వ్యక్తి పెంట్ హౌస్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బోయిన్పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని డెయిరీ ఫారం రోడ్, ఓల్డ్ బోయిన్పల్లిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపిన వివరాల ప్రకారయి కరీంనగర్ జిల్లాకు చెందిన వేముల కృష్ణారెడ్డి (63)గత పది సంవత్సరాలుగా ఓల్డ్ బోయిన్పల్లిలోని సాయి చంద్ర ఎన్క్లేవ్లో పెంట్ హౌస్ అద్దెకు తీసుకుని ఒంటరిగా నివాసం ఉంటున్నారు. భార్యతో విడిపోయిన తరువాత నుంచి ఆయన అక్కడే ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.గత మూడు రోజులుగా ఆయన ఫోన్కు స్పందించకపోవడంతో, బంధువు ఏ. యామిని ఆందోళన చెందారు. హైదరాబాద్కు వస్తున్న కుటుంబ స్నేహితుడు వేణును ఇంటికి వెళ్లి చూడమని కోరారు. ఆదివారం మధ్యాహ్నం వేణు అక్కడికి చేరుకుని తలుపు లోపల నుంచి లాక్ అయి ఉండటాన్ని గమనించాడు. పలుమార్లు తలుపు తట్టినా స్పందన రాకపోవడంతో తలుపు పగులగొట్టి లోపలికి వెళ్లగా, వేముల కృష్ణారెడ్డి ఇనుప ర్యాక్కు తాడు సహాయంతో ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించాడు. ఆయన వెంటనే బంధువులకు సమాచారం అందించాడు. అప్పటికే మృతదేహం కుళ్లిపోయి గదిలో దుర్వాసన వ్యాపించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఆరోగ్య సమస్యలు, ఒంటరితనం కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

# రాజేంద్రనగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**- కాలి బూడిదైనా ఇంట్లోని వస్తువులు**

**- మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది**

**- షార్ట్ సర్క్యూట్ కారణం అంటున్న పోలీసులు**





**రాజేంద్రనగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)** ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఓ ఇల్లు దగ్ధమై ఇంటిలో ఉన్న వస్తువులు, దుస్తులతో సహా ఫర్నిచర్ కాలి బూడిదయిన ఘటన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలో ఓ ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఫ్రిడ్జ్,వాషింగ్ మిషన్, ఇన్వెటర్, బీరువా, డబుల్ కాట్ మంచం, వస్త్రాలు, వంట సామాగ్రి, నగదు, అగ్నికి ఆహుతై పోయాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం మంటలు చెలరేగి క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం దగ్ధమైందని బాధిత కుటుంబీకులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఫైర్ స్టేషన్ ఎస్ఐ చంద్రనాయక్ ఘటన వివరాలు తెలిపారు. శివరాంపల్లి లో శివకుమార్ గాయత్రి మోడల్ స్కూల్ పక్కన టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తున్నాడు. ముందు టిఫిన్ సెంటర్ దాని వెనక చిన్న రూమ్ లో ఇన్వెటర్ తో పాటు గృహపకరణలు ఉన్నాయి. ఇన్వెటర్ ఓవర్ హీట్ కారణంగా విద్యుత్ షాక్ ఏర్పడి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదం జరగడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. దాదాపు లక్షన్నర వరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు కాలేదని అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు తెలిపారు.

# ఆగి ఉన్న కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**- తప్పిన పెను ప్రమాదం, కారు ధ్వంసం**

**- బండ్లగూడ జాగిర్ హైదర్ షాకోట్ వద్ద ఘటన**




**రాజేంద్రనగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)** ఆగి ఉన్న కారును ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పి కారు ధ్వంసమైన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిది లోని హైదర్ షాకోట్ వద్ద చోటు చేసుకుంది. మెహదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె (%ూ 08 ఖదీ% 5288) బస్సు చేవెళ్ల కు వెళ్తుండగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ప్రధాన రహదారి స్వీట్ హౌస్ వద్ద ఆగి ఉన్న కియా కారును వెనుక వైపు నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు భారీగా ధ్వంసం అయింది.తాను మరో ప్రైవేటు వెహికల్ ను తప్పించే క్రమంలో కారును ఢీ కొట్టినట్లు తెలిపిన బస్సు డ్రైవర్ కరుణాకర్ కారణం ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో భారీ ఎత్తున వాహనాలు స్తంభించాయి. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వాహనాలను క్లియర్ చేశారు.

# కౌండిన్య బంధుమిత్ర సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 16 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కౌండిన్య బంధుమిత్ర సంఘం కార్తీకమాస వన సమారాధన లో భాగంగా ఆత్మీయ సమ్మేళన మహోత్సవం -2025 ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కౌండిన్య బంధు మిత్రులందరికీ ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఒకరినొకరు పలకరించుకుంటూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. చిన్నారులు స్టేజీపై ఆటపాటలతో కౌండిన్య బంధుమిత్రులను ఆనందపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్,బి. యన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న గౌడ్,మాజీ కౌన్సిలర్ అంజన్ కుమార్ గౌడ్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరుస వెంకటేశ్వరరావు, పలగాని రామారావు,పెద్ది వెంకయ్య గౌడ్,వీరంకి వీరస్వామి గౌడ్,బత్తిన వెంకట రంగారావు,సోమగాని సత్యనారాయణ గౌడ్,మిద్దె సత్యనారాయణ గౌడ్,రిటైర్డ్ ఏసిపి ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమతా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు.






**బోయిన్‌పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):** సమతా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్బిఐ కాలనీ ఆధ్వర్యంలో ఆదివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. విశిష్ట అతిథిగా (యూ. కే) చైల్డ్ సైకాలజిస్టు మమత ఏలూరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లోకాదాస్ నాగేశ్వరరావు, నాయకులు సుధన్ రెడ్డి, రేణుక, రాకేష్, ఇతర కాలనీ సభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో వినోదాత్మక గేమ్స్ నిర్వహించగా, ఆట%-%పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు.

# పవర్ లిఫ్టింగ్ లో పక్కా చాటున బండ్లగూడ యువకుడు

## - ఓపెన్ నేషనల్ లో గోల్డ్ మెడల్ సాధించిన నారా శశాంక్

**రాజేంద్రనగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి)** పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడకు చెందిన యువకుడు పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించాడు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడకు చెందిన నారా నాగరాజు, అర్చన దంపతుల కుమారుడు నారా శశాంక్ కె.ఎల్.ఎమ్ యూనివర్సిటీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతను బెంగళూరులో జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ నేషనల్స్ లో 56 కేజీల విభాగంలో పోటీపడి అదరగొట్టాడు. శశాంక్ రెండో స్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకున్నాడు. ఎస్బీడీ, స్క్వాట్ లో 115 కేజీలు, బెంచ్ లో 75 కేజీలు, డెడ్ లిఫ్ట్ లో 170 కేజీలు ఎత్తి రెండో స్థానం సాధించాడు. ఓవరాల్ గా డెడ్ లిఫ్ట్ లో మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. గత కొంతకాలంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న నారా శశాంక్ ఇప్పుడు జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు గెలిచాడు. బెంగళూరులో శనివారం రాత్రి జరిగిన ఈ తెలంగాణ, పోటీల్లో గోవా, అస్సాం, జార?ండ్ కర్ణాటక, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. పవర్ లిఫ్టింగ్ లో




అద్భుతమైన ప్రతిభ కనబరిచిన శశాంక్ ఆదివారం గంధం గూడ లోని తన నివాసానికి చేరుకున్నాడు. పవర్ లిఫ్టింగ్ లో తెలంగాణకు పథకాలు సాధించిన శశాంక్ పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను మరమ్మత్తులు చేయాలి మీ మిద్దెల మల్లారెడ్డి



**శేరిలింగంపల్లి,నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో పాదాచారులకు చాలా ఇబ్బందిగా ఉందని తలచి మునిసిపల్ శాఖ మంత్రి హఫీస్ పెట్ డివిజన్ పరిధిలో మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కట్టించడం జరిగింది ఇట్టి బ్రిడ్జిలను కనీసం మెయింటెన్ చేయలేని ప్రస్తుత ప్రభుత్వం జిహెచ్ఎంసి అధికారులు ఆల్విన్ చౌరస్తాలో ఒకటి దీప్తి శ్రీనగర్ ఎదురుగా ఒకటి మై హోమ్స్ ఎదురుగా ఒకటి ఇలా మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మా ప్రభుత్వంలో కట్టియడం జరిగింది. ఇట్టి బ్రిడ్జిల వద్ద అసాంఘిక కార్యక్రవాలు రాత్రి అయితే చాలు జరుగుతా ఉన్నవి మరి మహిళలు ముసలివారు పిల్లలు ఇట్టి బ్రిడ్జి ఎక్కిరోడ్డు దాటలేని పరిస్థితిలో రోడ్డు క్రాస్ చేస్తుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఎంతైనా ఉంది కాబట్టి వెంటనే ఇట్టి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మరమ్మత్తులు చేసి లిఫ్టులను బాగు చేసి ఒక్కొక్క బ్రిడ్జి వద్ద ఒక్కొక్క వాచ్మెన్ పెట్టగలరని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి కోరుచున్నాడు గతంలో ఇట్టి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసే సమయంలో ఉన్నటువంటి సంబంధిత అధికారులు నాసిరకం లిఫ్టులను పెట్టడం జరిగింది కాబట్టి వారి పైన కూడా చర్య తీసుకుని లిఫ్టులను బాగు చేయించి ప్రజలకు అందుబాటులో ఉంచగలరని స్థానిక ప్రజలు కోరుచున్నాను.



# ఆర్యవైశ్య సంఘం కార్తీక మాసం వన భోజనములో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ లో జరిగిన ఆర్య వైశ్య సంఘం మయూరి నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆర్యవైశ్య సంఘం సభ్యుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా ఆర్య వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,ఇది ఒక శుభపరిణామం అని,ఆర్య వైశ్య సంఘం సభ్యులు ఐక్యత గా ఉండాలి. ఆర్య వైశ్య సంఘం సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మన కులం తో పాటు ఇతర కులస్తులను గౌరవిస్తూ వారి కి అన్ని విధాలుగా తోడుగా నిలవాలని,అందరూ కలిసి మెలిసి ఉండేలా సోదర భావంతో ఉండలని,అదేవిధంగా ఆర్య వైశ్య సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళలలో అందుబాటులో ఉంటానని,తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒకే చోట చేరుకుంటామని,సమాచార మార్పిడి వీలుగా ఉంటుంది అని,అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది అని,ఒక కుటుంబం గా మేలుగుతామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు,సభ్యులు,మహిళల పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలంటూ హయత్ నగర్ తహసీల్దార్ కు చెన్నగౌని ఫిర్యాదు

అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 16 (ప్రజాజ్యోతి) హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలంటూ హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగౌని రవీందర్ గౌడ్ హయత్ నగర్ మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. రామకృష్ణ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపుమేరకు ఆయన అక్కడకు వెళ్లి సెల్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణ పనులను చేపడితే సెల్ టవర్ రేడియేషన్ వలన చిన్నారులు వృద్ధులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపడుతున్న నిర్వాహకులు తక్షణమే సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హయత్ నగర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలంటూ కాలనీవాసులతో కలసి ఆయన వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ను సెల్ టవర్ నిర్మాణ పనులు జరుగుతున్న చోటికి పంపించి నిర్మాణ పనులు నిలిపి వేయించడం జరిగిందని చెన్నగౌని రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్న గౌని రవీందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కేరళకు చేరుకున్న స్వాముల పాదయాత్ర

**- అన్నదాన ప్రభువు మనీ వర్ధన్ రెడ్డి**

**- పుట్టినరోజు సందర్భంగా స్వాములకు బిక్ష ఏర్పాటు**

**చేవెళ్ల నవంబర్ 16(ప్రజా జ్యోతి):** శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి గత నెల 12 వ తేదీన బయలుదేరిన స్వాములు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలు దాటుతూ ఆదివారం కేరళ రాష్ట్రంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు గురుస్వామి రాంప్రసాద్ స్వామి వెంకటేష్ గురు స్వామి పాదయాత్ర విజయవంతంగా నడిచిన స్వాములు అందరికీ పూలతో కొత్త బట్టలతో శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా పలుగుట్ట గ్రామానికి చెందిన పి విజయ శివారెడ్డి కుమారుడు మనీ వర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాదయాత్రగా వెళ్తున్న స్వాములకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నవంబర్ 14 తారీకు పాదయాత్ర చేస్తున్న స్వాములకు



భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు కలగాలని స్వాముల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందవాడ వెంకటేష్ గురు స్వామి నస్కల్ వెంకటేష్ గురుస్వామి తదితర స్వాములు పాల్గొన్నారు

# ఎల్వీప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో పిల్లల కళ్ల సంరక్షణ లక్ష్యంగా అవగాహన వాక్

**- మయోపియాపై అప్రమత్తంగా ఉండాలని సూచన**

**- ఈ వాక్ కు ఆరు వందల మంది హాజరు**

**శేరిలింగంపల్లి,నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** పిల్లల కళ్ల సంరక్షణే లక్ష్యంగా ఎల్వీప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో హైదరాబాద్లో అవగాహన వాక్ నిర్వహించారు. ఈ వాక్ కల్లం అంజి రెడ్డి క్యాంపస్ నుంచి కేబీఆర్ పార్క్ వరకు తిరిగి క్యాంపస్కు ఈ వాక్ సాగింది. ఈ వాక్ లో ఆరు వందల మంది పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు. మయోపియా అవగాహన కోసం రూపొందించిన ప్లకార్డులు పట్టుకొని నడిచారు.పిల్లలు బయట ఆడుకోవాలని,సూర్య కాంతి తగలాలని ఈ ప్లకార్డులలో రాశారు. ఈ విధంగా చేయడం ద్వారా మయోపియా వృద్ధిని నెమ్మదించవచ్చన్న సందేశాన్ని ఇచ్చారు.ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల పిల్లల్లో కనిపించే కంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ వాక్ నిర్వహించింది. ఈ సంవత్సరం నవంబర్ 10 నుంచి 16వ తేదీ మధ్య మయోపియా అవగాహన థీమ్తో దీనిని నిర్వహించారు. వారం రోజులు సాగిన ఈ వేడుకలు నవంబర్ 16వ తేదీన నిర్వహించిన అవగాహన వాక్ తో ముగిశాయి. హైదరాబాద్లోని కల్లం అంజి రెడ్డి క్యాంపస్లో రోగులు,పాఠశాల విద్యార్థులు, ఉద్యోగుల పిల్లల కోసం డ్రాయింగ్ పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. బంజారా హిల్స్లోని హిల్మెన్, రిచ్మండ్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. నవంబర్ 13వ తేదీన చిల్డ్రన్స్ డే జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల మయోపియా పరిశోధకులు డాక్టర్ పవన్ వెర్కిచర్ల మాట్లాడుతూ పిల్లలకు బ్లాక్బోర్డ్ లేదా దూరంలోని వస్తువులు స్పష్టంగా కనిపించకపోతే ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటువంటి లక్షణాలు గమనిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవాలని కోరారు. మొబైల్,టీవీ స్క్రీన్లను వీలైనంత వరకు తక్కువగా ఉపయోగించాలన్నారు. సూర్యకాంతిలో ఆడుకోవడం, సరైన వెలుతురులో,సరైన కోణంలో పుస్తకాలు పట్టుకొని చదవడం ద్వారా మయోపియా రావడాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు.మయోపియా దీర్ఘకాలంలో అనేక కంటి సమస్యలకు దారి తీసే అవకాశం ఉందన్నారు. నివారణే ఉత్తమమైన మార్గమని చెప్పారు. పిల్లలకు సరైన మార్గదర్శకత, చికిత్స అందించే ప్రత్యేక మయోపియా క్లినిక్ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో ఉందని తెలిపారు. మొబైల్ ఫోన్లో వీడియోలు చూడటం కంటే టీవీకి కనెక్ట్ చేసి పెద్ద స్క్రీన్లో చూడటం ఉత్తమమన్నారు. చిన్న స్క్రీన్ లేదా దగ్గర స్క్రీన్ కళ్లపై ఒత్తిడి పెంచుతుందన్నారు. ఆన్లైన్ క్లాసుల సమయంలో పెద్ద స్క్రీన్ ఉపయోగించాలన్నారు. తద్వారా పిల్లలు కొంచెం దూరంగా కూర్చోవడం ద్వారా కళ్లపై ఒత్తిడి, అలసటను తగ్గించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎల్వీప్రసాద్ నేత్ర వైద్యశాల చైల్డ్ సైట్ ఇన్స్టిట్యూట్




హెడ్ డాక్టర్ రమేష్ కేకున్నయ మాట్లాడుతూ మయోపియాను త్వరగా గుర్తిస్తే సమర్థవంతంగా నియంత్రించవచ్చన్నారు. చికిత్స ఫలితాలు అనేవి అది ఏ దశలో గుర్తించబడిందో అన్న దానిపై ఆధారపడి ఉంటాయని చెప్పారు. ఈ వాక్ మయోపియా లక్షణాలు, కారణాలు, తొందరగా గుర్తించడం, చికిత్సపై అవగాహన పెంచడంలో సహాయపడింది. తల్లిదండ్రులు సమయానికి వైద్యులను సంప్రదించాలన్న సందేశాన్ని కూడా ఇచ్చింది. మయోపియా అనేది చిన్నపాటి దూరంలోని వస్తువులు స్పష్టంగా కనిపించడం, కాస్త దూరంలోని వస్తువులు మసకగా కనిపించడం. బ్లాక్బోర్డ్ వంటి దూరంలోని వస్తువులు మసకగా కనిపించడం, కళ్లను ముడుచుకొని చూడటం, తరచూ తలనొప్పి రావడం, కళ్లను తరచూ రుద్దడం ఇవి మయోపియా ముఖ్య లక్షణాలు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ లక్షణాలను పిల్లల్లో గమనిస్తే వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించాలి. ప్రారంభ దశలో గుర్తించడం వల్ల చికిత్స ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయి. భారత్లో కూడా పిల్లల్లో మయోపియా వేగంగా పెరుగుతోంది. మారుతున్న జీవనశైలి ఇందుకు ప్రధాన కారణం. ఎక్కువసేపు స్క్రీన్ ముందు గడపడం, బయట సూర్యకాంతిలో ఆడకపోవడం, పుస్తకాలను చాలా దగ్గరగా పెట్టుకొని చదవడం, తగినంత వెలుతురు లేకుండా చదవడం వంటి కారణాల వల్ల పిల్లల్లో మయోపియా వృద్ధి చెందుతుంది. కొన్నిసార్లు ఇది కుటుంబపరంగా కూడా వస్తుంది. స్క్రీన్ టైమ్ తగ్గించడం, సూర్యకాంతిలో బయట ఆడించడం,పుస్తకాలను సరైన దూరంలో ఉంచి తగినంత వెలుతురులో చదవడం ద్వారా మయోపియా ప్రారంభం,దాని పురోగతిని నెమ్మదించేందుకు సహాయపడే మార్గాలు. ఈ వాక్లో బంజారాహిల్స్ హిల్ మెన్ హైస్కూల్, గండిపేట్ ఎన్టీఆర్ మోడల్ స్కూల్,మధురానగర్ విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్, బంజారాహిల్స్ రిచ్మండ్ స్కూల్ విద్యార్థులు ఈ వాక్లో పాల్గొన్నారు.

## రావిరాల చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలని కె ఎల్ ఆర్ ని కలిసిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు మత్స్య కార్మికులు మిషన్ ఎంపించి రావిరాల చెరువు లో ఉన్న గుర్రపు డెక్క ను తొలగిస్తాం కె ఎల్ ఆర్ హామీ



**మహేశ్వరం, నవంబర్ 15 (,ప్రజా జ్యోతి)**

రావిరాల చెరువులో ఉన్న గుర్రపు డెక్క ను తొలగించాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు రావిరాల మత్స్య కార్మికులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె ఎల్ ఆర్ ని కలిశారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రావిరాల పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించడానికి సంబంధిత అధికారులతో కేఎల్ఆర్ ఫోన్ చేసి మాట్లాడి వారం రోజుల్లో అధికారుల గుర్రపు డెక్కన్ తొలగించే మిషన్ పంపిస్తామని రావిరాల మత్స్య కార్మికులకు కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. గుర్రపు డెక్క పెరగడంతో మత్స్య కార్మికులకు ఇబ్బంది కలుగుతుందని అలాగే చాపల మృతి చెందుతున్నాయని వెంటనే గుర్రపు డెక్కను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కేఎల్ఆర్ స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మత్స్య కార్మికులకు హామీ ఇచ్చారు. మత్స్య కార్మికుల కేఎల్ఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాశం లింగం గుంటి బాలేష్, గుంటి గణేష్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు మన భోజ కార్యక్రమములు కొమ్మిరి శెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి,నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లోని రాం నగర్ కాలనీ లో నిర్వహించిన కాపు,మున్నూరుకాపు సంఘాల వన భోజనాలలో సుప్రజ గ్రూప్ చైర్మన్ టుడి ప్రవీణ్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు మెమంటోలు అందజేయడం జరిగింది. అనంతరం నిర్వాహకులు సాయిబాబా ని ప్రవీణ్ ని కార్యక్రమం లో పాల్గొన్న పలువురు కాపు మరియు మున్నూరు కాపు సభ్యులకు శాలువాతో సత్కరించడం జరిగింది.

# ప్రముఖ కంపెనీలు సీఎంఆర్ఎఫ్ కు నిధులు సమకూర్చండి

**తుక్కుగూడలో పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మహేశ్వరం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం, నవంబర్ 15, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.. తుక్కుగూడ కార్యాలయంలో పలువురు రోగులు, వారి బంధువులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కిచ్చెన్న అందజేశారు. ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఏ విధంగా ముందుండి సహాయం చేస్తారో అదే విధంగా ఆరోగ్యరక్షణకు, పేదలకు వరంగా ఉన్న సీఎంఆర్ఎఫ్ కు ప్రముఖ కంపెనీలు నిధులు సమకూర్చాలని కోరారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10లక్షల ఉచిత కార్పొరేట్ వైద్యం, సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి),ఎల్ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని కే ఎల్ ఆర్ అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు సహా బంధువులు పాల్గొన్నారు.



## కార్యక్రమంలో పాలుపంచుకొని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి



**కొడంగల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ :** 108 దంపతులచే లక్ష్మీ నారాయణ యజ్ఞం కార్యక్రమం , ప్రముఖ ప్రవచన కర్త, మహా సహస్రావధాని, పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఉపన్యాసకులు శ్రీ.గరికిపాటి నరసింహారావు గారి ప్రవచన కార్యక్రమము విజయవంతం చేసిన దాతలకు,108 మంది పుణ్య దంపతులకు , వారి కుటుంబ సభ్యులకు, కోడంగల్ పుర ప్రముఖులకు, వ్యాపార, వాణిజ్య వేత్తలకు, హిందూ వాహిని, యూత్ కమిటీ సభ్యులకు,విశ్వ హిందు పరిషత్ సభ్యులకు, ధార్మిక సేవా సమితి సభ్యులకు, ఏకలవ్య సంస్థ ఉపాధ్యాయులకు,మురహారి వాశిష్ట కే ఎస్ వి ఫంక్షన్ హాల్ యజమాని , అందరికి టిఫిన్ మరియు భోజనం ఏర్పాటు చేసిన నందారం మిడిదోడ్డీ మధు , మళయాళ ఆశ్రమం షాద్ నగర్ శ్రీ శ్రీ శ్రీ దయానంద స్వాముల వారి కి, అధికారులు, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది కి, ప్రజా ప్రతినిధులు,నాయకులు, పోలిస్ శాఖ వారికి, ప్రింట్ మీడియా,ఏలాక్ట్రానిక్ మిడీయా మిత్రులకు , ఉద్యోగ, ,ఉపాధ్యాయులకు, హాజరైన భక్తులకు. ఆధ్యాత్మిక ధార్మిక సేవాసమితి కొడంగల్ తరపున పేరు పేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

-దళారులను నమ్మి మోసపోవద్దు

-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కాశీంపూర్, ధామర్ చేడ్ గ్రామాలలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “వరి ధాన్యం కొనుగోలు” కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఆదివారం రోజు ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ రైతులు బాధపడకుండా వారి వద్దకే వెళ్లి దళారుల నుండి మోసపోవదని ఆఖరి వరకు ప్రతిగింజను కొనుగోలు చేయాలని సూచించారు.ఎమ్మెస్పీద్వారా23 89 ఏగ్రేడ్, బిగ్రేడ్2369 రూపాయలు కొనుగోలు చేయాలని సన్న వడ్లకు 500 బోనస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట ప్రకారంగా ఎంత ఆర్థికంగా ఇబ్బంది ఉన్న కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరంలో కాశీంపూర్ డ్వాక్రా మహిళలు వరి కొనుగోలు కేంద్రంలో ఎటువంటి అవకతవకలు లేకుండా చక్కగా పనిచేశారని అసెంబ్లీలో కూడా ప్రస్తావించానని పేర్కొన్నారు. మహిళలకు ఏపని అప్పచెప్పిన వారుచక్కగా చేస్తారని సూచించారు. మహిళలు వంటింటికే పరిమితము కాకుండా వ్యాపారంలో ఆర్థికంగాఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ ఏపీఎం పద్మారావు, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరేష్, హనుమంతు, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, భీమప్ప,శంకర్ రెడ్డి, కాశీంపూర్ నర్సింలు, మధుసూదన్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, రాధిక, పద్మ ,నవనీత సురేష్ గౌడ్ ఫయాజ్, జగదీష్, సాయిలు, వడ్ల శివకుమార్, సీసీలు అంబన్న, రాములు,భీమ్యానాయక్, సెవ్య నాయక్, జగదీష్, నరేందర్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ పెట్టుబడులే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- డిసెంబర్ 8, 9న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- సమ్మిట్ లో పాల్గొననున్న దేశీయ, విదేశీ కంపెనీలు
- అంతర్జాతీయ వేదికగా మహేశ్వరం
- ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లను పరిశీలించిన
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







**మహేశ్వరం, నవంబర్ 15,(ప్రజా జ్యోతి)** భారీ పెట్టుబడులే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ డిసెంబర్ 8, 9న దేశానికే కాకుండా అంతర్జాతీయీకరణకు కొత్త దిశనిచ్చే మెగా సమ్మేళనంగా ఎదగబోతోంది. ఈ కార్యక్రమాన్ని అత్యున్నత స్థాయిలో నిర్వహించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాంగణాన్ని, ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. 1,300 పైచిలుకు అంతర్జాతీయ ప్రతినిధుల హాజరవుతారని తెలిపారు. ఈ రెండు రోజుల మహాసభలకు 25 కి పైగా దేశాల నుండి, 1,300 పైగా ప్రతినిధులు హాజరుకానున్నారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్లు, ఐటీ సూపర్ గైంట్స్, ఆటోమొబైల్, బయోటెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, స్మార్ట్ సిటీలు, హెల్త్‌కేర్, డిజిటల్ సంస్థలు పాల్గొనబోతున్నాయని తెలిపారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, డెల్టా, ఇంటెల్, బీఎంసీ, సిమెన్స్ తదితర సంస్థలు ప్రాతినిధ్యం వహించనున్నాయని అన్నారు. జపాన్‌కు చెందిన మారుబేని కార్పొరేషన్ 1,000 కోట్లతో ఫ్యూచర్ సిటీలో ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి అడుగు పెట్టింది. ఇతర జపాన్, అమెరికా, యూరప్, సింగపూర్, గల్ఫ్ దేశాల కంపెనీలు భారీ పెట్టుబడులకు సిద్ధం అవుతున్నాయని అన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్ సెలవైన రెండు రోజుల్లో రాష్ట్రానికి కనీసం రూ. 3 లక్షల కోట్లకు పైగా విదేశీ, దేశీయ పెట్టుబడులు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ, ఎడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్, ఐటీ రంగాల్లో అగ్ర గ్లోబల్ కంపెనీలు తెలంగాణను కేంద్రంగా ఎంపిక చేసుకున్నట్టు ప్రకటించాయి. రాష్ట్ర విస్తరణ, నాలెడ్జ్ హబ్‌గా తెలంగాణ అతి వేగంగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు స్పష్టంగా తెలిపారు. భవిష్యత్తు లక్ష్యంగా 1 ట్రిలియన్ జిడిపి సాధనకు ఇదే ప్రధాన దశ అని పేర్కొన్నారు. ఈ సమిట్‌లో ‘తెలంగాణ విజన్’ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9న విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి



### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పానుగంటి పర్వతాలు

**మహేశ్వరం, నవంబర్ 15,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం సిపిఐ కార్యాలయంలో మహేశ్వరం కందుకూరు మండలాల కౌన్సిల్ సభ్యుల సమావేశం నియోజకవర్గ కార్యదర్శి దత్తు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పానుగంటి పర్వతాలు హాజరై మాట్లాడుతూ భారత గడ్డ పైన 1925 డిసెంబర్ 26.న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక కర్షక శ్రేయస్సు కోసం సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన పార్టీయే భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో భూ పోరాటాలు ఎంతోమంది ప్రాణ త్యాగాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన కొనియాడారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని పార్టీ శ్రేణులు కార్మికులు కర్షకులు రైతులు పార్టీ శ్రేయోభిలాషులు పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దత్తు నాయక్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం లో సరూర్నగర్ బాలాపూర్, కందుకూరు మహేశ్వరం మండలాలలో జీపు జాతను నిర్వహించి భారత కమ్యూనిస్టు పార్టీ తెలియజేయడం కోసం కార్యకర్తలు నడుము బిగించి గడపగడపకు ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య మహేశ్వర మండల కార్యదర్శి పి దేవేందర్ గౌడ్, కందుకూరు మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు, వైట్ క్లిప్ జనరల్ సెక్రెటరీ ఎన్ యాదగిరి,సాయి, రామచంద్రయ్య రాములు రమేష్ జోసెఫ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవముగా ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి 28 వ వార్షికోత్సవ వేడుకలు:

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న పూజ్య శ్రీశ్రీశ్రీ దయానందగిరి స్వామి, బ్రహ్మశ్రీ కరికపాటి గార్లు**

**- 108 మంది దంపతులతో సామూహిక లక్ష్మీనారాయణ యజ్ఞం**








**కొడంగల్ నవంబర్16 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ మండల కేంద్రంలో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి 28 వ వసంత వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు , వేడుకలో భాగంగా మలయాళ స్వామి ఆశ్రమ పీఠాధిపతులు షాద్నగర్ వారి ఆధ్వర్యంలో 108 దంపతులచే శ్రీ లక్ష్మీ నారాయణ యజ్ఞ కార్యక్రమము నిర్వహించారు. అనంతరం ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు భక్తులనుదేశించి మన భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలు ఇతిహాసాలు తదితర విషయాలను భక్తులకు విడమరిచి తెలుపుతూ ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించాలని నీతి నిజాయితీ ధర్మం సత్యం తదితర సుగుణాలతో మెలగాలని తన ప్రవచన మాధుర్య పదములతో భక్తులకు విడమర్చి ప్రబోధించారు . అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. అనంతరం మలయాళ స్వామి ఆశ్రమ పీఠాధిపతి పూజ శ్రీశ్రీశ్రీ దయానందగిరి స్వామీ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు గార్లకు ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులందరూ శాలువా పూలదండతో సత్కరించారు. ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి వారు నిర్వహించిన ఈ యొక్క కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమంలో పాలుపంచుకున్నారు . భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా హిందూ యువ వాహిని, ఆర్ఎస్ఎస్, సనాతన ధర్మ పరిరక్షణ సమితి, తదితర ధార్మిక సంఘాలు ఈ యొక్క కార్యక్రమానికి తమ వంతుగా సహకరించారు. రాజకీయాలకతీతంగా పలువురు ప్రముఖులు తరలివచ్చారు . కార్యక్రమంలో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు డాక్టర్ హీరాలాల్ , నారాయణ టీచర్ , హకీం బాలరాజ్ టీచర్, బసుదే తుకారం, బాకారం మల్లయ్య టీచర్, మరియు హిందూ వాహిని సభ్యులు, ఆర్ఎస్ఎస్ సభ్యులు , సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు తదితర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలం కుపన్ కొట్ గ్రామానికి చెందిన బషీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ తల్లి ఇటీవలే మరణించడంతో ఇట్టి విషయాన్ని తెలుసుకుని ఆదివారంరోజువారి ఇంటికి వెళ్లి పరామర్శించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి, నర్సింలు రాము నాయక్, మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి** యాలాల్ మండలం నాగాసముందర్ గ్రామానికి చెందిన నర్సింహ రెడ్డి సోదరి కర్ణాటక రాష్ట్రా బన్నూర్ వాస్తవ్యులు నాగమణి ఇటీవల చేవెళ్ల బస్సు యాక్సిడెంట్ లో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన పైలెట్ రోహిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సింలు, రాజవర్ధన్ రెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాలా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు



**- పట్టించుకోని అధికారులు, ఫిర్యాదు చేసినా ఆగని పనులు**

**- కలెక్టర్ గారు చర్యలు తీసుకోండి**

**పరిగి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** అధికారులకు ఫిర్యాదు చేశాక పనులు ఆగకుండా మరింత రెట్టింపు వేగంతో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పరిగి మున్సిపల్ లోని కొత్తచెరువు నాలా, బఫర్ జోన్ లో వారం రోజులుగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారంటూ స్థానికంగా పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఇరిగేషన్ డి కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు చేసి వారం గడుస్తున్న ఎక్కడ పనులు ఆగకుండా మరింత శరవేగంగా పనులు నిర్వహిస్తున్నారు అంటూ పక్క పొలం పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి ఫిర్యాదులు బుట్ట దాఖలైనమా పట్టా భూముల తోపాటు, కొత్తచెరువు నాలా బఫర్ జోన్ ఆక్రమిస్తూ సినిమా థియేటర్ యాజమాన్యం కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారంటూ ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులన్నీ బుట్ట దాక లేనా అంటూ తప్పు పడుతున్నారు. ఈ కాంపౌండ్ వాల్ కడితే మా ఇంట్లోకి నీళు వస్తాయంటూ కొందరు, నాలా బఫర్ జోన్ ఆక్రమిస్తున్నారని మరికొందరు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఏంటంటూ తప్పుపడుతున్నారు.

**కలెక్టర్ గారు. కాస్త మీరైనా పట్టించుకోండి..**



కొత్తచెరువు నాలా, పఫర్ జోన్లో కడుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేసి ఓఫర్ జోన్ లో ఉన్న ఇల్లు కాంపౌండ్ వాల్ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని కోరుకుంటున్నారు.

**దొంగ డాక్యుమెంట్లు సృష్టించారు : సయ్యద్ మక్సుద్**



దొంగ ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి నా పట్టా భూమిని ఆక్రమించారు. రాఘవాపురం మల్లయ్య, సత్తయ్యలకు కేవలం నాలుగెకరాల పట్టా భూమి మాత్రమే ఉంది. అందులోంచి 3.18 గుంటల భూమిని నేను కొనుగోలు చేశా. మిగతా 22 గుంటల భూమి మాత్రమే సినిమా థియేటర్ యజమాని చందర్ రావు కొనుగోలు చేశారు. మరో పట్టాదారు కేవలం 10 గుంటల భూమి కొనుగోలు చేశారు. మొత్తం 32 గంటలకు గాను ఎకరా పైన కబ్జాలో ఉన్నారు. అంతేకాకుండా నాలను కూడా కబ్జా చేస్తున్నారు. ఫేక్ డాక్యుమెంట్లు క్యాన్సల్ చేసి, నాలాను కాపాడాలి.